**నువ్వు నేను**

నీవు పుట్టిన తర్వాతే నేనూ పుట్టాను
నీవు బతికినన్నాళ్ళూ నేనూ బతికాను
నీవు పోయిన రోజుకు నేను సాక్షిగా నిలిచాను

కాని....
పదివత్సరాల క్రితం,
నీపాటలో నే మైమరిచాను
నీ విన్యాసాలకు నే పరవశించాను

చిన్నతనంలో...
నీపై మమకారం పాటగానే మిగిలింది
నీజ్ఞాపకం ఓ అభినందనగానే గుర్తుంది
ఎందుకో నీ ఉనికి అక్కడెక్కడో ఆగింది!
ఎందుకో నీ ఉనికి ఇన్నాళ్లూమర్చింది?

మర్చిన ఏమార్చినా!
చెదిరిన, మతిపోయిన, ఎన్నో పాటల నడుమ
నీపాట,ఒక్కసారైనా గుర్తుకు రాకుంది
ఎమయ్యిందో! అసలేంజరిగిందో!

నీ పాట నా జ్ఞాపకంలో
పాషన్ తో ఆర్తితో  స్ఫూర్తితో........
ఎంత రక్తి! ఎంత భావం! ఎంత రాగం
ఎంత వేగం? ఎంత గానం?

నిన్న నీ హృదయ స్పందన ఆగింది
బీట్ ఇట్! జస్ట్ బీట్ ఇట్!
కోటి జ్ఞాపకాల్లో గంటలను మ్రోగించింది,
కొవ్వత్తులను వెలిగించింది
చిన్నతనం ఆసక్తులను మేలుకొల్పింది

ఒక్క హృదయం సడి ఆగింది
వేల కోట్లహృదయాల సడి వినేందుకా?
నీ పాట మరి నీహృదయమే వినలేదెందుకనో!
బెటర్ ప్లేస్‌ను వెతుకుతూ వెళ్ళిందా?

నీ జాతి.......
 నిన్ను వింతగా చూసింది
తెల్లజాతి నిను చూసి నవ్వింది!
సంగీత ప్రపంచం నినుచూసి బెదిరింది
సభ్య ప్రపంచమే నినుచూసి చెదిరింది
సమాజపోకడ నిన్ను ఛిద్రం చేసింది

జాతి వివక్షపై నీ పోరాటం
నీ జీవన విధానంగా మార్చి
నీ రూపమే ఎల్లలుగా చేసి
నీముఖమే సాధనంగా మల్చి
ప్లాస్టిక్ డాక్టర్లకో  ప్రయోగశాలగా

మమ్మల్ని ఏమార్చి... ఓ జాక్సన్!
నీరంగుపై నీకెంత విరక్తి
సృష్టికి ప్రతిసృష్టి పై నీ యిద్ధ ప్రకటన
గెలుపు ఓటమిల బేరీజులలో
నిర్వచల్లో అనేక వైరుధ్యాలు
 కావవి నీకు కొలమానాలు

వి.ఉషారాణి, హైద్రాబాద్  తేదీ 30.6.09